# అంబరాన్నంటిన సోనియమ్మ జన్మదిన వేడుకలు

## నూకల రంగరావు ఆధ్వర్యంలో 1000 మందికి అన్నదానం





- తెలంగాణ ప్రజల స్వప్నాన్ని తీర్చిన త్యాగధనురాలు
- 15ఏండ్ల పాటు అధ్యక్షురాలిగా సుదీర్ఘకాలం కాంగ్రెస్ నడిపించిన ధీర వనిత సోనియమ్మ
- రాహుల్ నాయకత్వంలో దేశంలో మార్పు మొదలయ్యింది
- మోడీ కేడీలను గద్దె దింపే రోజులు దగ్గర్లోనే ఉన్నాయి
- కాంగ్రెస్ పాల్వంచ పట్టణ అధ్యక్షులు నూకల రంగరావు
- ఘనంగా మాజీ ఏఐసీసీ అధ్యక్షురాలు సోనియాగాంధీ జన్మదిన వేడుకలు
- హిమాచల్ ప్రదేశ్ గెలుపు సోనియమ్మకి జన్మదిన కానుకగా సంబురాలు

**శామ్, డిసెంబర్09(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం నియోజకవర్గం పాల్వంచ పట్టణం టీపీసీసీ సభ్యులు ఎడవల్లి కృష్ణ నాయకత్వం బలపరుస్తూ పాల్వంచ పట్టణ అధ్యక్షులు నూకల రంగరావు ఆధ్వర్యంలో మాజీ ఏఐసీసీ అధ్యక్షురాలు సోనియాగాంధీ జన్మదిన వేడుకలు అంబరాన్ని అంటే విధంగా సంబరాలు నిర్వహించారు. పాల్వంచ మున్సిపాలిటీ పక్కన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, అభిమానుల నడుమ భారీ కేక్ కట్ చేశారు. అనంతరం హిమాచల్ ప్రదేశ్ లో కాంగ్రెస్ పార్టీ గెలుపు సోనియమ్మ జన్మదిన కానుకగా 1000 మందికి నూకల రంగారావు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్వంచ పట్టణ అధ్యక్షులు రంగరావు మాట్లాడుతూ..తెలంగాణ ప్రజల స్వప్నాన్ని తీర్చిన త్యాగధనురాలు సోనియమ్మ అని, 15ఏండ్ల పాటు అధ్యక్షురాలిగా సుదీర్ఘకాలం కాంగ్రెస్ నడిపించిన ధీర వనిత అని, రాహుల్ నాయకత్వంలో దేశంలో మార్పు మొదలయ్యిందని, మోడీ కేడీలను గద్దె దింపే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని అన్నారు. 1998 నుండి భారత జాతీయ కాంగ్రెస్ పార్టీకి సోనియా అధ్యక్షురాలుగా వ్యవహరిస్తున్నారని, భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ భార్య, 1991 రాజీవ్ గాంధీ హత్య తరువాత కాంగ్రెస్ నాయకులు ఆమెను ప్రధాని తీసుకోమని అడుగగా ఆమె నిరకరించారని తెలిపారు. 1997 రాజకీయ రంగప్రవేశం చేసిన సోనియా 1998లో కాంగ్రెస్ పార్టీకి అధ్యక్షురాలిగా ఎన్నికయ్యారని, 2004 నుంచి సోనియాగాంధీ యునైటెడ్ ప్రొగ్రేసివ్ ఏలీయాస్‌కు అధ్యకురాలిగా వ్యవహరిస్తున్నారని గుర్తు చేశారు. సెప్టెంబర్ 2010లో వరుసగా నాలుగో సారి కాంగ్రెస్ పార్టీకి అధ్యక్షురాలుగా ఎంపిక కావడంతో 125 ఏళ్ల చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీకి అతి ఎక్కువ కాలం అధ్యక్షురాలిగా వ్యవహరించిన వారిగా ఆమె చరిత్ర సృష్టించారని, 2013లో ఫోర్బ్స్ పత్రిక సోనియాను ప్రపంచంలోనే 3వ అత్యంత శక్తివంతురాలైన స్త్రీగా పేర్కొన్నదని తెలిపారు. విశిష్ట జాబితాలో 2007లో 6వ ర్యాంకు ఇచ్చిందని, 2006 మేలో రాయ్ బరేలి నియోజకవర్గం నుంచి 400,000 ఓట్ల అత్యధిక మెజారిటీతో లోక్ సభకు ఎన్నికైనారని పేర్కొన్నారు. యుపిఎ, జాతీయ సలహా సంఘాల అధ్యక్షురాలిగా జాతీయ గ్రామీణ ఉపాధి పథకం, సమాచారా హక్కు చట్టాల అమలులో ముఖ్యపాత్ర పోషించారని, ఆమె నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ 2009 సారస్వత ఎన్నికల్లో గెలిచి, మన్మోహన్ సింగ్ ప్రధానిగా ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. 1991 తరువాత 206 లోక్ సభ స్థానాల్లో గెలిచిన ఏకైక పార్టీ కాంగ్రెస్ కావడం విశేషమన్నారు. ఈ ఎన్నికల్లో ఆమె మూడోసారి రాయ్ బరేలి నుండి ఎంపికయ్యారని, 2013లో 15 ఏళ్ళు కాంగ్రెస్ అధ్యక్షురాలిగా వ్యవహరించిన మొదటి వ్యక్తిగా సోనియా చరిత్ర సృష్టించారన్నారు. అదే సంవత్సరంలో ఎల్.జి.బి.టి హక్కులను పరిరక్షించేందుకు సుప్రీం కోర్టు ఇచ్చిన సెక్షన్ 377 చట్టాన్ని ఖండించారని, రాబోవు రోజుల్లో కేంద్రంలో, రాష్టంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం తథ్యంని పాల్వంచ పట్టణ అధ్యక్షులు నూకల రంగరావు తెలిపారు.

ఈ కార్యక్రమములో:సీనియర్ కాంగ్రెస్ నాయకులు,బద్దీ కిషోర్, ఐఎన్‌టీయూసీ నాయకులు జెలీల్, పాల్వంచ మైనార్టీ పట్టణ అధ్యక్షులు చంద్ పాషా, కాంగ్రెస్ నాయకులు పైడిపల్లి మనోహర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాయల శాంతయ్య, కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు బొమ్మిడి మల్లికార్జున్, కొత్తగూడెం పట్టణ బీసీ అధ్యక్షులు పల్లపు వెంకటేశ్వర్లు, పాల్వంచ మండల అధ్యక్షులు గద్దల రమేష్, పాల్వంచ పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు చారి, మండల బీసీ సెల్ అధ్యక్షులు కట్టా సోమయ్య, పాల్వంచ పట్టణ బీసీ సెల్ నాయకులు లోగాని మురళి, రేవంత్ రెడ్డి యూవ సేన అధ్యక్షులు వానపాకుల రాంబాబు, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు పునేమ్ అనుదీప్, నియోజకవర్గ కో-కో ఆర్డినెటర్ షఫీ, నాయకులు రాములు నాయక్, యమ్మన భాను తేజ, నూకల నారాయణ, వేమరెడ్డి, జక్కుల శ్రీనివాస్, శనగ లక్ష్మణ్, పక్రోద్దీన్, తెలికపల్లి రమణ మూర్తి, భూక్య శ్రీనివాస్, పవన్, రాంబాబు, ఫైజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



